మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

శుక్రవారం 1 మార్చి 2024 పేజీలు 8

# బిఆర్‌ఎస్ మునిగిపోయే పడవ

## బిజెపిలో చేరినఎం పి రాములు, ఆయన కుమారుడు భరత్ ప్రసాద్




**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు టిఆర్‌ఎస్ నేత పోతుగంటి రాములు బిజెపిలో చేరారు గురువారం సాయంత్రం న్యూఢిల్లీలోని బిజెపి జాతీయ కార్యాలయంలో తన కుమారుడు కల్వకుర్తి జడ్పిటిసి భరత్ ప్రసాద్ తో కలిసి కాషాయ కండువా కప్పుకున్నారు ఎంపీ రాములతో పాటు నాగర్‌కర్నూల్ బిఆర్‌ఎస్ నాయకులు డిసిసిబి డైరెక్టర్ జక్కా రఘునందన్ రెడ్డి కూడా బిజెపిలో చేరారు. న్యూఢిల్లీ బిజెపి జాతీయ కార్యాలయంలో కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్, జాతీయ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర బిజెపి ఇంచార్జ్ తరుణ్ చుగ్ , డాక్టర్ కె లక్ష్మణ్ బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు మరియు డీకే అరుణ బిజెపి జాతీయ ఉపాధ్యక్షులుల సమక్షంలో బీజేపీలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు మరియు కల్వకుర్తి జడ్పిటిసి పోతుగంటి భరత్ ప్రసాద్,డిసిసిబి డైరెక్టర్ జక్కా రఘునందన్ రెడ్డిలను బిజెపి జాతీయ నేతలు కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ రాములు మాట్లాడుతూ బీజేపీలో చేరడం సంతోషంగా ఉందని దేశానికి సేవ చేయాలని భరత్ ప్రసాద్ రాజకీయాల్లోకి వచ్చారన్నారు. యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందనీ నియోజకవర్గ అభివృద్ధి చెందలన్న ఉద్దేశంతో,ఎస్సి వర్గీకరణ కోసం,దళిత వర్గాలకు న్యాయం చేకూరుతుందని బీజేపీలో చేరానన్నారు.ఏ పార్టీలో ఉన్నా ప్రజా సేవ,అభివృద్ధి తనకు ముఖ్యం అన్నారు. మోడీ నాయకత్వంలో పనిచేయాలని బీజేపీలో చేరానని ఎవరిని విమర్శించడానికి కాదన్నారు.మోదీ నాయకత్వ పాలనను గ్రామ గ్రామానికి తీసుకెళ్తానని తక్కువ మాట్లాడుతూ ఎక్కువ పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా డా.లక్ష్మణ్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ ఎంపి రాములు మచ్చ లేని నాయకులని తెలంగాణలో మోడీ మయం కానుందన్నారు. మునిగిపోయిన పడవని బిజెపి తెలంగాణలో తిరుగులేని శక్తిగా మారుతుందని, గతపదేళ్ళలో తెలంగాణకు కేంద్రం ఎన్నో నిధులు ఇచ్చిందన్నారు. తెలంగాణ బిజెపి ఇంచార్జ్ తరుణ్ చుంగ్ మాట్లాడుతూ ప్రతిరోజు దేశంలో ఎదో ఒక ప్రాంతం నుంచి సమాజం కోసం పనిచేసేవారు బీజేపీలో చేరుతున్నారన్నారు. ప్రధాని నేతృత్వంలో 10 ఏళ్లలో పేదరికానికి వ్యతిరేకంగా మోడీ యుద్ధం చేస్తున్నారన్నారు.




# యువత నిన్నూతన భారతాన్ని ఆవిష్కరించాలి

## : కలెక్టర్ జి.రవినాయక్




**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ మహిళా డిగ్రీకళాశాలలో భారత ప్రభుత్వం యువజన కేంద్ర సర్వ సులు క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూయువకేంద్రం ఆధ్వర్యంలో గురువారం నైబర్ హుడ్ యూత్ పార్ల మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లాక లెక్టర్ జి. రవినాయక్ మాట్లాడుతూ, అతి పెద్ద ప్రజా స్వామ్య వ్యవస్థ కలిగిన భారత పార్లమెంట్‌ను గురించి వివరిస్తూ చేసిన కార్యక్రమాన్ని అభినందించారు. యువత పార్లమెంటరీ వ్యవహారాలపైన, శాసన నిర్మాణప్రక్రియపైన పూర్తి అవగాహన కలిగి ఉండి, వినూత్న భారతాన్ని అవిష్కరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్. డా? విజయ్ కుమార్ మాట్లాడుతూ, మన యువత దేశ అభివృద్ధిని, అభ్యున్న తిని ఆకాక్షించే విధంగా మునుముందు అనేక కార్యక్రమాలు జరిగేలా, దీనిలో భాగంగా కళాశాల యువత తమవంతు కృషిని చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నిజమైన పార్లమెంట్‌ను తలపించే విధంగా విద్యార్థినులు "మాక్ పార్ల మెంటిను నిర్వహించి, అనేక అంశాలను ఉత్సాహంగా చర్చించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ గంగాధర్, అమీనా ముంతాజ్ జహాన్, అకడమిక్ కో ఆర్డినేటర్ లావణ్య, సుధాకర్ రెడ్డి, మద్దిలేటి, ఇమాన్యుల్,సనా జబీన్ అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జిల్లా యువజన అధికారి శ కోటా నాయక్, అనిల్ కుమార్ గౌడ్, రాజేందర్ గౌడ్ లు నిర్వహించారు.

# ఉపాధిహామీ పథకం పనులు చేసేందుకు ఎక్కువమంది కూలీలకు అవకాశం కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మరికల్ మేజర్ న్యూస్:** మండలకేంద్రంలో ఉపాధి హామీ పథకం పనులపై డి. ఆర్.డి.ఎ.ఎంపీడీఓ, టెక్నికల్ అసిస్టెంట్‌లతో సమావేశం సమీక్షించారు. మండలంలో గ్రామాల వారిగా ఉపాధి హామీ పనులు ఏం జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాలలో కూలీల సంఖ్య పెంచి పనికి సరిపడా డబ్బులు వచ్చేలా చూడాలని తెలిపారు. ఉపాధి పనుల్లో వందకు పై బడి కూలీల సంఖ్య ఉండాలన్నారు. పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చేసిన పనులపై స్క్రీన్ షాట్ పెట్టాలన్నారు. ట్యాంకర్లకు డబ్బులు ఎవరు ఇస్తున్నారని తక్కువ ఎవరు వస్తే వారి ట్యాంకర్లు వినియోగించుకోవాలన్నారు. ప్రతి పని యాప్ లో నమోదు చేయాలన్నారు. పే ఆర్డర్ ఇవ్వాలని, జాబ్ కార్డులు ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్ల గురించి మాట్లాడుతూ ఎక్కడెక్కడ సిసి రోడ్లు వేస్తున్నారు వాటి పనులు పూర్తయ్యా లేదా అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే మిగతా 2లో

## శ్రీ శ్రీ శ్రీ తెలుగోనిపల్లి ఆంజనేయస్వామి ( జాతర)

# రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అల్వాలపాడు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ తెలుగోనిపల్లి ఆంజనేయస్వామి (జాతర)సందర్భంగా స్వామివారి రథోత్సవాన్ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగింది. ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి రథోత్సవం లాగడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గాని ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా గద్వాల, కర్ణాటక రాష్ట్రాల నుంచి అనేక మంది భక్తులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించారు. స్వామి దర్శనం కొరకు భక్తులు పోటెత్తారు జరిగినది అని తెలిపారు. శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ఈ సంవత్సరం రైతులకు సకాలంలో వర్షాలు పడి గిట్టుబాటు ధరలు రావాలి. ప్రజలందరు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ళ జీవించాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డి.ఆర్ విజయ్, మాజీ సర్పంచ్ వీరన్న గౌడ్, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు జి. వేణుగోపాల్, మధు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి

## - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి - ప్రైవేటు పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యేలు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణం మర్రికుంటలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఎస్ ఎస్ ఆర్ ప్రైవేటు పాఠశాలను గురువారం మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డిలు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పాఠశాల నుంచి మెరుగైన విద్యను అందించి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరేలా కృషి చేయాలని వారు పేర్కొన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చందర్, కౌన్సిలర్లు వెంకటేష్, సత్యం సాగర్, యాదగిరి, విభూది నారాయణ, షఫీ , నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎక్కువమంది కూలీలకు అవకాశం కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

దృష్టికి తీసుకురావాలన్నారు. సాఫ్ట్వేర్ సమస్య లేకుండా చూడాలన్నారు. ప్రతిరోజు లేబర్ హాజరు తీసుకోవాలని కనుమనూరులో తక్కువ మంది లేబర్ ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని ఎక్కువ లేబర్లు తీసుకోవాలన్నారు. ఎఫ్టిఓ లను పంచాయతీ సెక్రెటరీ చూసుకోవాలని ఆదివారం కూడా పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిపారామీటర్ పరిధిలో సమస్యలను పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ రాజేశ్వరి, ఎంపీడీవో, ఎఫ్. ఏ. టి. ఎస్.లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలలో మాక్ పోలింగ్ నిర్వహించండి : కలెక్టర్ పి ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూలు, మేజర్‌న్యూస్:** ఎన్నికల అవగాహన కార్యక్రమం స్వీప్‌లో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ కళాశాలలు, ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించాలన్న కలెక్టర్ ఆదేశాలతో, డిఆర్డిఓ అధికారులు విద్యార్థులకు ఓటువిలువ తెలియజేసేలా రేపుపలు విద్యాసంస్థలలో మాక్‌పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని, ఓటు హక్కును ప్రతి పౌరుడు వినియోగించుకో వాలని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఏ విధంగా పనిచేస్తున్నాయో విద్యార్థులు తెలుసుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టానున్నట్లు డిఆర్‌డిఓ పిడి చిన్న ఓబులేసుతెలియజేశారు.

## విద్యార్థులో అభ్యాస సామర్థ్యాల పెంపొందించాలి



**కృష్ణ మేజర్‌న్యూస్:** విద్యార్థులో అభ్యాస సామర్థ్యాల పెంపోందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని మండల నోడల్ అధికారి నిజాముద్దీన్ అన్నారు. మండలంలోని హిందుపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం అయన సందర్శించి మాట్లాడారు మార్చి నెల 30. రోజుల్లో విద్యార్థులలో కనీస అభ్యాస సామర్థ్యాల అనుగుణంగా ఎ.బి.సిల గ్రూపులుగా విభజించి ప్రణాళికలతో రూపొందించాలన్ని తగ సూచనలు సలహాలు నోడల్ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మీరా కులకర్ణి, ఉపాధ్యాయులు ఎం.అర్ అజయ్, హనుమదాసు, కస్తూరి, ప్రశాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయిన సందర్భంగా జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి జిల్లా కేంద్రంలోని సీవీ రామన్ జూనియర్ కళాశాల, త్రివేణి జూనియర్ కళాశాల లోని పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆమె అధికారులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎక్కువ మంది గుమిగూడవద్దని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అధికారులు ఎవరైనా సరే పూర్తిగా తనిఖీ చేశాకే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి సూచించారు.

# పదో తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## - అధికారులు తప్పనిసరిగా పరీక్షల షెడ్యూలు, మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** పదో తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సూపరిండెంట్ లు ప్రధాన బాధ్యత వహించాలని, ఉదాసీనతకు వీల్లేదని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో జిల్లా విద్యా శాఖ ద్వారా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు, ఎం.ఈ.ఒ లతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మార్చి 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లు, అధికారుల బాధ్యతలపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో చీఫ్ సుపరిండేంట్ లు ఎలాంటి అలసత్వం కానీ ఉదాసీనతకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 35 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. వాటిల్లో మొత్తం 6906 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి పరీక్షకేంద్రాలకు ప్రశ్నా పత్రాలు తరలించడం, వాటిని పరీక్షా కేంద్రంలో లెక్క ప్రకారం తీసుకోవడం, తిరిగి సమాధాన పత్రాలను పోస్టు ద్వారా పంపే వరకు చీఫ్ సూపరింటెండెంట్లు పూర్తి బాధ్యత వహించాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు సీసీ కెమెరాల పర్యవేక్షణలో మాత్రమే ప్రశ్నాపత్రాలను తెరవాలని చెప్పారు. సంబంధిత కేంద్రాలకు చెందిన ప్రశ్నాపత్రాల కోడ్ ను జాగ్రత్తగా సరి చూసుకోవాలన్నారు. అధికారులు తప్పనిసరిగా పరీక్షల షెడ్యూలు, మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కనీస మౌళిక సదుపాయాలు బెంచీలు, తాగునీరు, మరుగుదొడ్లు సక్రమంగా ఏర్పాటు చేయాలని సూచించారు. రెండు రోజుల ముందే పరీక్షా కేంద్రాలను శుభ్రం చేసుకోవాలనీ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో కాపీయింగ్ జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. కాపీయింగ్‌ను ప్రోత్సహించ వద్దని అలాంటివి తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహణ జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థులకు అకాస్మాత్తుగా ఏదైనా జరిగినా, లేదా ఏదైనా అత్యవసరం ఉన్నా వెంటనే పై అధికారులకు తెలియజేయాలన్నారు. సెంటర్లలోకి ఎట్టిపరిస్థితుల్లో సెల్ ఫోన్ అనుమతి లేదని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు ఫీజులతో సంబంధం లేకుండా విద్యార్థికి హాల్ టికెట్ జారీ చేసేవిధంగా బాధ్యతలు తీసుకోవాలని ఎం. ఈ. ఒ లను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈవో గోవిందరాజులు, ఎ .సి.జి. గణేష్, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారులు, ఎంఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య





**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అల్లపాడు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి జాతర సందర్భంగా రథోత్సవంలో పాల్గొని పూజా కార్యక్రమంలో హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య వారి వెంట మాజీ ఉపసర్పంచ్ గోపాల్, ఆనంద్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, తిప్పన్న, సికే రంగన్న, సుదర్శన్, నర్సింలు,నీలాలి నాగేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరూర్ వాల్మీకి శ్రీనివాస, పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి,ఆనంద్ గౌడ్, సదనంపల్లి గోపాల్, కొండపల్లి ఈశ్వర్, గంజి రాములు, చింతలకుంట గోవిందు, పాల్వాయి అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల నిర్వహణ పూర్తి బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్లదే

## - డీఈఓ గోవిందరాజులు





**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పదో తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సుపరిండెంట్ లు ప్రధాన బాధ్యత వహించాలని, ఉదాసీనతకు వీల్లేదని నాగర్ కర్నూల్ డిఇఓ గోవిందరాజులు ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో జిల్లా విద్యా శాఖ ద్వారా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులతో అవగాహన కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. మార్చి 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లు, అధికారుల బాధ్యతలపై డిఈఓ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో చీఫ్ సుపరిండేంట్ లు ఎలాంటి అలసత్వం కానీ ఉదాసీనతకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 59 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. వాటిల్లో మొత్తం 10500 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి పరీక్షకేంద్రాలకు ప్రశ్నా పత్రాలు తరలించడం, వాటిని పరీక్షా కేంద్రంలో లెక్క ప్రకారం తీసుకోవడం, తిరిగి సమాధాన పత్రాలను పోస్టు ద్వారా పంపే వరకు చీఫ్ సూపరింటెండెంట్లు పూర్తి బాధ్యత వహించాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు సీసీ కెమెరాల పర్యవేక్షణలో మాత్రమే ప్రశ్నాపత్రాలను తెరవాలని చెప్పారు. సంబంధిత కేంద్రాలకు చెందిన ప్రశ్నాపత్రాల కోడ్ ను జాగ్రత్తగా సరి చూసుకోవాలన్నారు. అధికారులు తప్పనిసరిగా పరీక్షల షెడ్యూలు, మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కనీస మౌళిక సదుపాయాలు బెంచీలు, తాగునీరు, మరుగుదొడ్లు సక్రమంగా ఏర్పాటు చేయాలని సూచించారు. రెండు రోజుల ముందే పరీక్షా కేంద్రాలను శుభ్రం చేసుకోవాలనీ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో కాపీయింగ్ జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. కాపీయింగ్ ను ప్రోత్సహించ వద్దని అలాంటివి తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహణ జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థులకు అకాస్మాత్తుగా ఏదైనా జరిగినా, లేదా ఏదైనా అత్యవసరం ఉన్నా వెంటనే పై అధికారులకు తెలియజేయాలన్నారు. సెంటర్లలోకి ఎట్టిపరిస్థితుల్లో సెల్ ఫోన్ అనుమతి లేదని చెప్పారు. పరీక్షలకు ఇంకా 18 రోజుల సమయం మిగిలి ఉందని, అప్పటివరకు విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టెన్ జిపిఎస్ సాధించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎ .సి.జి. రాజశేఖర్ రావు, సెక్టోరల్ అధికారి షర్ఫుద్దీన్, నోడల్ అధికారి కురుమయ్య సైన్స్ అధికారి కృష్ణారెడ్డి ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజ్ పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 2న కృష్ణ వంతెనపై వాహనాల రాకపోకలు ప్రారంభం



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండలంలోని జాతీయ రహదారి 167 కృష్ణానది పై నిర్మించిన బ్రిడ్జి, రోడ్డు మరమ్మతు పనులు పూర్తికావడంతో మార్చి 2వ తేదీ శనివారం తెల్లవారుజామున 4గంటల నుండి వాహనాల రాకపోకలు ప్రారంభించునున్నట్లు గురువారం ఓ ప్రకటనలో ఎస్ఐ ఎస్ఎం నవీద్ తెలిపారు. బ్రిడ్జి పై పగుళ్లు,గుంతలు ఏర్పడిన కారణంగా వాటిని తొలగించి జనవరి 17 వ తేదీ నుంచి బ్రిడ్జి పై నూతన సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు. జనవరి 17 నుంచి మార్చి 1వ తేది వరకు దాదాపు 43 రోజులు పాటు ఇటు తెలంగాణ రాష్ట్రం,అటు సరిహద్దు కర్ణాటకకు వాహనాల రాకపోకలు పూర్తిగా నిషేధించారు. ప్రస్తుతం వంతెన పనులు పూర్తికావడంతో శనివారం తెల్లవారుజాము నుండి వాహనాల రాకపోకలు ప్రారంభిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సర్వేనెంబర్1 ప్రభుత్వ స్థలాన్ని కాపాడండి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ముందు ఉన్న సర్వే నెంబర్ 1గల ప్రభుత్వ భూమిని కొంతమంది నాయకులు కబ్జాకు గురి చేస్తున్నారు అని అంతేకాకుండా ప్రభుత్వ స్థలంలో బోర్ద్ త్రిల్లింగ్ వెయ్యడం జరిగిందని ఆ స్థలాన్ని కబ్జాకు గురి కాకుండా కాపాడాలని జిల్లా కలెక్టర్ కోయ హర్షకు ఆప్రభుత్వ స్థలం యొక్క సర్వేనెంబర్1కి సంబంధించిన పత్రాలను అందించి తెలపడం జరిగింది. అట్టి సలానికి కబ్జాకు పాల్పడుతున్న వారిపై ఈ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలోఅఖిలపక్ష నాయకులు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ కొరకు షి టీమ్ పనిచేస్తుంది ఏఎస్ఐ శ్రీదేవీ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీస్ ఆదేశాల మేరకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షిటిం ఆధ్వర్యంలో విద్యార్థినులకు పలు సామాజిక అంశాలపై బాల్య వివాహాలు, గుడ్‌టచ్ బడ్‌టచ్, మహిళల అక్రమ రవాణా, అమ్మాయిలను వేదించడం, బాలకార్మిక వ్యవస్థ, మూఢనమ్మకాలు మొదలగు వాటిపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా %ూూ×% శ్రీ దేవీ గమాట్లాడుతూజిల్లాలో మహిళలు హక్కులు, రక్షణకు షీటీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ లేదా 100కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు ఎస్ఐ శ్రీదేవీ, బలరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద డిగ్రీ పీజీ కాలేజీలో ఘనంగా సైన్స్ దినోత్సవం



**మహబూబ్నగర్ విద్యా విభాగం మేజర్‌న్యూస్:** సైన్స్ డే సందర్భంగా గురువారం స్వామి వివేకానంద డీగ్రీ, పీజీ కాలేజీలోని సైన్స్, బీకామ్, బిఏ, బి.బి.ఎ, విద్యార్థిని, విద్యార్థులు సైన్స్ డే సందర్భంగా వివిధ సృజనాత్మకమైన సైన్స్ ఎక్స్ప రిమెంట్స్‌ను మరియు ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా కె.రాజ్‌కుమార్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ బోర్డు పియు వచ్చేసి విద్యార్థుల ప్రతిభను ప్రశంశిస్తూ విద్యార్థులలో అంతర్గతంగా దాగిఉన్న శాస్త్రీయ పరిజ్ఞానాన్ని భాహిర్గతం చేయడానికి ఇది ఒకమంచి వేదిక అన్నారు. విద్యార్థులను శాస్త్రీయంగా తీర్చిదిద్దుటకు ఈ కాలేజీ విద్యార్థులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరెస్పాండంట్, సెక్రటరీ ఫణి ప్రసాద్ రావు, డైరెక్టర్ ఇబ్రహీం ఖలీల్, ప్రిన్సిపాల్ కె.కుమారస్వామి, వైస్ ప్రిన్సిపాల్ డీ.రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సాఫ్ట్వేర్ రంగంలో పై మక్కువ పెంచుకుంటున్నారు

### - జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్





**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** గురువారం మహబూబ్నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మహబూబ్నగర్ పట్టణంలోని ప్రభుత్వ బేసిక్ ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాల నుండి 52 మంది విద్యార్థులను హైదరాబాద్ పట్టణంలో ఉన్నటువంటి ఇన్ఫోసిస్ కంపెనీ ఎక్స్ పోజర్ సందర్శనకు వెళ్లారు. కార్యక్రమంలో విద్యార్థులకు సాఫ్ట్వేర్ ఉద్యోగులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఒక్కో విద్యార్థికి ఒక్కొక్క సాఫ్ట్వేర్ ఇంజనీర్ను మార్గదర్శకులుగా నియమించారు. పదవతరగతి తర్వాత భవిష్యత్తులో సాధించాల్సిన లేదా చేయడానికి అవసరమున్న అన్ని కోర్సుల పైన అవగాహన కల్పించారు. విద్యార్థులు వారి జీవితంలో సాధించాల్సిన లక్ష్యం పైన కూడా అవగాహన కల్పించారు. జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడిన తర్వాత సమాజానికి సేవ చేయాల్సిన బాధ్యతను కూడా విద్యార్థులు తెలుసుకున్నారు. తదుపరి ఇన్ఫోసిస్ ఆవరణలో ఉన్న 450 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్స్, అభివృద్ధి పరిచిన అటవీ భాగమును అలాగే ఇన్ఫోసిస్ లోని ఇతర కార్యాలయాలను సందర్శించారు. కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు సాఫ్ట్వేర్ రంగం పైనగాని జీవితంలో ఉన్నర శిఖరాన్ని అధిరోహించడానికి గాని ఇష్టపడతారని దాని కార్యక్రమాలు విద్యార్థుల లోపల మానసిక అలాగే అభివృద్ధికి దోహదపడుతుందని. జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సిఎం ఓడాక్టర్ బాలు యాదవ్ బైకాని, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఈనెల 3న పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి

### - బిజినపల్లి వైద్యాధికారి డాక్టర్ శివకుమార్



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** వైద్య ఆరోగ్యశాఖ ద్వారా పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల వరకు గల చిన్నారులకు ఈనెల 3న పోలియో ఆదివారం నాడు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పోలియో చుక్కల కేంద్రాలలో పోలియో చుక్కలు ఉచితంగా వేస్తూనట్లు బిజినేపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ ఏం.శివకుమార్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ 12పోలియో చుక్కల కేంద్రాలలో గుర్తించిన 2042 మంది చిన్నారులకు ఆదివారం నాడు ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య ఆరోగ్య సిబ్బంది ద్వారా తప్పనిసరిగా పోలిచుక్కులు వేస్తామని ఆయన తెలిపారు. బిజినపల్లి మండలకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్, బిజినేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం,ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో, శాయిన్ పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద, మహదేవునీపెట్ గ్రామం లోప్రాథమిక పాఠశాలలో, మమ్మాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో,వట్టెం గ్రామంలో ఆరోగ్యఉప కేంద్రం,గ్రామపంచాయతీ కార్యాలయం,వెలుగొండ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం,గ్రామపంచాయతీ కార్యాలయం,పోలేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ప్రత్యేకంగా పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. పోలియో చుక్కలు 0-5 సంవత్సరాల వరకు రెండు చుక్కల మందును ఉచితంగా వేస్తారని, ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ప్రత్యేకంగా సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఈ కార్యక్రమానికి, ఈప్రాంత ప్రజా ప్రతినిధులు, అధికారులు,యువత మహిళామండలి సభ్యులు,స్వచ్ఛంద సంస్థల వారు సహకరించాలని కోరారు.మరిన్ని వివరాలకు 9440656369 లో సంప్రదించాలని తెలిపారు.

## ఉపాధి పనులలో కూలీల శాతం పెంచండి - జిల్లా పరిషత్ సీఈవో యాదయ్య





**పానగల్ మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేపట్టేందుకు కూలీలు అధికంగా హాజరయ్యే విధంగా గ్రామాల్లో అవగాహన కల్పిం చాలని వనపర్తి జిల్లా పరిషత్ సీఈఓ యాదయ్య సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, వేసవికాలం ప్రారంభం అవుతున్నందున వ్యవసాయ పనులు కూడా పెద్దగా లేనందున జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలికి ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించడం మన బాధ్యత అన్నారు, అందుకోసం కూలీలు పనులకు హాజరయ్యే విధంగా కృషి చేయాలని తెలిపారు, మండలంలోని 28 గ్రామపంచాయతీలలో తాగునీటి సమస్య ఏర్పడకుండా చూడాలని ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు, పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను వసూలు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు, నర్సరీల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని హరితహారం కార్యక్రమం నాటికి అన్ని రకాల మొక్కలను నర్సరీలో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు, కార్యక్రమంలో ఎంపీడీవో కోటేశ్వర్ మండల పంచాయతీ అధికారి రఘురాం ఏపీవో కుర్మయ్యలు పాల్గొన్నారు.

## మార్చి 18 నుండి జరిగే పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్



**నారాయణపేట మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ హాల్లో పదవ తరగతి పరీక్షలపై గురువారం సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ కోయ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని 38 పరీక్షా కేంద్రాలలో మార్చి 18 నుండి ఏప్రిల్ ఒకటి వరకు ఉదయం 9.30 నుండి 12.30వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు 7678 మంది హాజరవుతారని తెలిపారు. వారిలో 95 మంది ప్రైవేట్ విద్యార్థులున్నరని తెలిపారు. 38 మంది చీఫ్ సూపరింటెండెంట్, 38 మంది డిపార్ట్మెంటల్ అధికారులు, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఉంటారని తెలిపారు. పరీక్ష కేంద్రాలను ఏ బీసీలుగా విభజించి వాటి స్ట్రాంగ్ రూము నుండి జిల్లాలో 10 రూట్స్, డిస్పాచ్ అఫ్ క్వశ్చన్ పేపర్స్ 10స్టోరేజ్ పాయింట్స్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్లో దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు, జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలి, 144సెక్షన్ అమలు చేయాలి పోలీస్ శాఖ, డ్రింకింగ్ వాటర్ డి.పి.ఓ. చూడాలి, ఆర్.టి.సి. వాళ్ళు బస్సు సౌకార్యం కల్పించాలని మరియు పవర్‌సప్లై విద్యుత్ శాఖ చూసుకోవాలి, పోస్టల్ శాఖ వాళ్ళు జాగ్రత్తగా ఉండాలి అని సూచించారు, పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ లింగయ్య, డిఈవో అబ్దుల్ గని, డి.టి.ఓ. యాదగిరి ఆర్.టి.ఓ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ప్రకటనపై టీఎస్ యుటిఎఫ్ హర్షం

**గోపాలపేట మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటన చేయడం పట్ల గోపాల్పేట రేవల్లి మండలాల టీఎస్ యుటిఎఫ్ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఊరికి ప్రభుత్వ బడి ప్రతి బడిలో ఉపాధ్యాయుడు ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వం దాదాపు 11వేల 68 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ కోసం మెగా డీఎస్సీ ప్రకటన చేయడం చాలా సంతోషకరమైన విషయం అని ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలని తెలిపారు రాష్ట్రంలో బీఈడీ చేసిన నిరుద్యోగులు కు ఉపాధి దొరుకుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి హమిత్ గోపాలపేట యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కార్యదర్శి సూరయ్య రేవల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు గంధం కృష్ణ రాములు యాదవ్ ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు



**పెబ్బేరు, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగాపూర్‌లో పదవ తరగతి విద్యార్థులకు పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశించేందుకు గురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. పదవ తరగతి తర్వాత అందరికీ అందుబాటులో అతితక్కువ ఖర్చుతో పాలిటెక్నిక్ విద్య ఒక బంగారు బాటగా ఉపయోగపడు తుందని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఫ్యాకల్టీ అనిల్ గౌతం, అర్హత్ విద్యార్థులకు తెలియజేశారు. పదవతరగతి లేదా తత్సమాన పరీక్షల్లో ఉత్తీర్ణులైన ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఉచితంగా ఫీజు రీయింబర్స్మెంట్తో పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ద్వారా ఈ ఎంపిక ఉంటుందని ఈ పరీక్షలను మే నెలలో నిర్వహిస్తారని ఇందుకు అప్లై చేసేందుకు ఏప్రిల్ 22 వరకు గడువు ఉన్నదని తెలియజేశారు ప్రవేశ పరీక్షల్లో వచ్చిన మార్కులు ఆధారంగా ప్రవేశాలు ఉంటాయని తెలియజేశారు, ఉపాధ్యాయులు ఎంఎన్ విజయకుమార్, రాజశేఖర్ గౌడ్, నాగన్న, పిఈటి ఇందిరా పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్‌న్యూస్:** ఎదుట్ల గ్రామానికి చెందిన దూ డల బాలపిరు అనారోగ్యానికి గురై మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి 5000 రూపాయలు పంపించగా ఆ రూపాయలను కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు గ్రామానికి చెందిన బాల పిరు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి మంద సత్యశిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో మానవతా దృక్పథంతో స్పందించి ఆ రూపాలను పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో మెడికల్ రాజు విష్ణు సాగర్ హోటల్ రాములు రాములు మారేపల్లి రాములు రమేష్ రాముడు శేషయ్య లింగం కురుమూర్తి తదితరులున్నారు.

## ఎమ్మార్సీని సందర్శించిన జిల్లా కోఆర్డినేటర్



**పానగల్, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనాన్ని గురువారం వనపర్తి జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ ప్లానింగ్ కోఆర్డినేటర్ శేఖర్‌తో కలిసి సందర్శిం చారు. ఎంఆర్సిలో యు డైస్ ప్లస్, విద్యార్థుల ఆధార్ గ్యాప్, డ్రాప్ బాక్స్ అప్డేషన్ సంబంధించిన వివరాలను కార్యాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, పెండింగ్ పనులపై దృష్టి సాధించి సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం జమ్మాపూర్ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించారు, బోధన సామర్థ్యాలను పరిశీలించి 3, 4, 6వ తరగతి విద్యార్థుల తెలుగు గణితం సామర్థ్యాలను వారు పరిశీలించారు. కార్యక్రమంలో సీఆర్పీలు, ఎంఐఎస్, కంప్యూటర్ ఆపరేటర్‌లు పాల్గొన్నారు.

## ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన లంకాల సంతోష రెడ్డి



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** చిన్నచింతకుంట మండలం దాసరిపల్లి గ్రామానికి చెందిన లంకాల సంతోష రెడ్డి ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించటం జరిగింది. గురువారం విడుదలైన గురుకుల జేఎల్. ఫలితాల్లో గురుకుల జునియర్ లెక్షరర్ మ్యాథమేటిక్స్ లో ప్రభుత్వ ఉద్యోగం సాధించటం జరిగింది. అంతకు పూర్వము విడుదలైన ఫలితాల్లో గురుకుల పీజీటి,గురుకుల టిజిటీ లకు కూడా అర్హత సాధించటం జరిగింది. ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత సాధించటం సంతోషంగా ఉంది అని తనకు ఇష్టమైన జూనియర్ లెక్షరర్ మ్యాథమేటిక్స్‌లో జాయిన్ అవుతాను ఈ సంధర్భంగా లంకాల సంతోష తెలియజేయడం జరిగింది. గ్రామానికి చెందిన లంకాల సంతోష కు ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు రావడంతో గ్రామస్తులు అభినందించారు.

## శివస్వాములకు అన్నదాన కార్యక్రమం

**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలో స్థానికశివాలయంలో శివలింగానికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ఇడుముడి ధారణపూజా కార్యక్రమం గోపన్‌పల్లి మఠంసురేష్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం శివ స్వాములు శ్రీశైలానికి పాదయాత్రకు బయలుదేరారు. గురువారం కౌకుంట్ల మండలానికి చెందిన నాగేశ్వరరావు దంపతులు ప్రతి సంవత్సరం శివ స్వాముల పాదయాత్రలో భాగంగా నల్లవెల్లి దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీల నిర్వహణపై నిర్లక్ష్యం తగదు - డిఆర్డిఓపిడి ఉమాదేవి



**పానగల్, మేజర్ న్యూస్ :** నర్సరీల నిర్వహణపై నిర్లక్ష్యం తగదని డిఆర్డిఓ పిడి ఉమాదేవి హెచ్చరించారు. మండలంలోని అన్నారం, గోప్లాపూర్ గ్రామాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఇరు గ్రామాలలో గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీలను ఆమె పరిశీలించారు. నర్సరీలలో పెంచుతున్న అన్ని రకాల మొక్కలు వచ్చే హరితహారం కార్యక్రమం నాటికి సిద్ధంగా ఉంచాలని సూచించారు, ప్రస్తుతం వేసవికాలం ఉన్నందున ఉదయం సాయంత్రం వేళల్లో మాత్రమే మొక్కలకు నీళ్లు పెట్టాలన్నారు. పంచాయతీ కార్యదర్శి తప్పనిసరిగా ప్రతిరోజు నర్సరీని పర్యవేక్షించాలన్నారు, అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వార కూలీలు చేపడు చెరువుల పూడికతీత పనులను ఆమె పరిశీలించారు, పనికి రానివారికి హాజరు వేస్తేచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు, మండలంలోని గ్రామాలలో ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి ఎప్పటికప్పుడు మస్టర్లను పరిశీలించాలని ఎంపీడీవో కోటేశ్వర్, ఉపాధి ఏపీవో కురుమయ్య ఆమె ఆదేశించారు, గోప్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆసరాపెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు, కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది ఉన్నారు.

## పద్మశ్రీ అవార్డు పొందడం గొప్ప విషయం - జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** వివిధ కళా రంగాలలో విశిష్ట సేవలందించి జాతీయ స్థాయిలో పద్మశ్రీ అవార్డు పొందడం గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ అన్నారు. గురువారం స్థానిక బాల భవన్ లో జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవులు కళాకారులు జాతీయ స్థాయిలో పద్మశ్రీ అవార్డు పొందడం చాలా గొప్ప విషయమన్నారు. కళారంగాలు చాలా గొప్పవని, ఏదైనా ఒకరంగాన్ని ఎంచుకొని ఆ రంగంలో విశేష కృషిచేసి విజయం సాధించినట్లయితే జీవితం సార్థకం అయినట్లేనన్నారు. నేటి విద్యార్థులందరు వీరిని స్ఫూర్తిగా తీసుకొని వివిధ రంగాలలో విశేష కృషిచేసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కవి, రచయితగా కూరెళ్ల విఠలాచార్య, హరికథ కళాకారినిగా ఉమామహేశ్వరి, బుర్ర వీణ వాయిద్యుడుగా దాసరి కొండప్పలు వారి రంగాలలో ఎనలేని విశిష్ట సేవలందించి జాతీయ స్థాయి అవార్డు అందుకున్న సందర్భంగా వారికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు అయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు జి. చెన్నకేశవరెడ్డి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ షేక్ కలందర్ భాష, వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు - ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాలో గురువారం నుండి ప్రారంభమైన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో భాగంగా తెలుగు పరీక్ష జరగగా 5972 మంది పరీక్షకు హాజరు కాగా,207 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి వెంకటరమణ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 32 ఇంటర్ పరీక్షా కేంద్రాలలో జనరల్, వొకేషనల్ కలిపి 6179 మంది ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 5972 మంది విద్యార్థులు హాజరయ్యారని, జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని, 207 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. జనరల్ అభ్యర్థులు 5066మందికి గాను 4894 మంది హాజరు కాగా, 172 మంది గైర్హాజరు అయ్యారని, అలాగే వొకేషనల్ 1113 మందికి గాను 1078 మంది హాజరు కాగా 35మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఇంటర్ బోర్డు అధికారులు కూడా జిల్లాలో పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు.

## ఇంటర్ ద్వితీయ సం. పరీక్షలు ప్రారంభం - డీఐఈఓ




**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియేట్ ద్వితీయ సం. పరీక్షలు ప్రారంభమైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ సుమన్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేసారు. జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంతరం లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగినట్లు తెలిపారు. జిల్లాలో రెండవ రోజు 33 పరీక్ష కేంద్రాలలో జరిగిన రెండవ సంవత్సరం మొత్తం 9852 మంది విద్యార్థులకు గాను 9644 మంది హాజరయ్యారు. 208 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హాజరైనవారిలో మొత్తం సం. 7968 జనరల్, 1676 ఒకేషనల్ విద్యార్థులున్నారు. ద్వితీయ సం. తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ, అరబిక్ సబ్జెక్టులకు పరీక్ష నిర్వహించబడింది. ఇంటర్ బోర్డు నియమ నిబంధనల మేరకు పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు కోసం ఏర్పాటు చేసారు. పరీక్షల సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు 8:30 గం.లకు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ చర్యలు చేపట్టారు. ఇంటర్ బోర్డు అధికారుల బృదం జడ్చర్ల తదితర ప్రాంతాల్లో పర్యటించారు. డీఐఈఓ నేతృత్వంలో డీఈసీ బృందం పలు ప్రైవేటు కళాశాల కేంద్రాలను సందర్శించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం ఛీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సీ.యస్, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్ తదితర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత





**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల్ నియోజకవర్గ మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో సిసి రోడ్ నిర్మాణ పనులకు రఘు నందిని పాఠశాల నుండి హై స్కూల్ వరకు 5 లక్షల వ్యాయంతో భూమి పూజ చేసిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చారి సరిత తిరుపతయ్య సరితమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశలో కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులేస్తుంది అందులో భాగంగానే ప్రతి గ్రామంలో వీధి రోడ్లు ఉండాలన్న ఉద్దేశంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు తప్పకుండా అమలు చేస్తుందని అనంతరం అమరవాయి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజ్వారం శ్రీనివాస్ రెడ్డి, అమరవాయికృష్ణారెడ్డి, బిజ్జారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ గోవిందు గోకారి, మెకానిక్ గోవిందు, గుడికాటి ఆశన్న, శాప కండ్ల కర్రన్న, ఉలియపల్లి జంగిలన్న, అమరవాయి గ్రామ ఎమ్మార్పీఎస్ తిమ్మన్న, ధోని ఆంజనేయులు, తిప్పన్న, రాజు, హర్వ రఘు బండ భాస్కర్, ప్రభాకర్, సామిల్,అరగిద్ద మాజీ సర్పంచ్ నర్సింలు, రాజేష్, పెద్దోడి రామకృష్ణ, గంజి రాములు, తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులతో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముఖాముఖి



**రేవల్లి మేజర్ న్యూస్ :** చెన్నారం గ్రామంలో గురువారము రోజు ఒక గృహ ప్రవేశం కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, గ్రామంలో ఉన్న సామాజిక విజ్ఞాన కళాశాల, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం చెందిన బీఎస్సీ కమ్యూనిటీ సైన్ విద్యార్థినుల ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని సందర్శించి, వారి యోగక్షేమాలు తెలుసుకొని అనంతరం వారితో ముఖాముఖీ అయి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత గురించి స్ఫూర్తిదాయకమైన మాటలతో విద్యార్థీనిలకు మార్గనిర్దేశం చేశారు. కళాశాల అధ్యాపకురాలు రాధిక దాములురి,సుప్తా సర్కార్ గ్రామ మాజీ సర్పంచ్‌లు రమేష్, బిఆర్ఎస్ గ్రామ అద్యక్షుడు అద్దం కురుమయ్య గ్రామ నాయకులు మధుసూదన్ రెడ్డి, సత్తార్,గుంట్టి బిచ్చయ్య, మద్దిలేటి, మల్లయ్య విద్యార్థినీలు ఉన్నారు.

## మెగా డీఎస్సీ ప్రకటనపై హర్షం
## టీఎస్‌టియు గద్వాల్ జిల్లా అధ్యక్షుడు రమేష్ కుమార్



**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** మెగా డీఎస్సీ ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తున్న టిఎస్‌టియు కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుద్యోగుల పట్ల వారికున్నటువంటి అభిమానం ఆదరణ ఈయొక్క మెగా డీఎస్సీ విడుదల ద్వారానే తెలుస్తుంది నిరుద్యోగులకు డీఎస్సీ ప్రిపేర్ అవుతున్నటువంటి అభ్యర్థులకు మంచి ఉపశమనాన్ని కలిగించినట్టు భావిస్తున్నాను అదేవిధంగా డీఎస్సీ నిర్వహణలో సమయంలోపు ఎలాంటి అవకతలు కాకుండా సకాలంలో నిర్వహించి ఫలితాలు విడుదల చేసి ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు కూడా వెంటనే చేపట్టాలని టిఎస్టియు ఆశాభావం వ్యక్తం చేస్తుంది అని అన్నారు.

## 3, 4న మహాసభ జయప్రదానికి కదిలి రండి



**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** భారతదేశంలో గత అనేక సంవత్సరాల నుండి సమాజ మార్పు కోసం వివిధ రకాల పద్ధతుల ద్వారా విప్లవం వస్తాదని అనేక త్యాగాలు చేసి, వివిధ సిద్ధాంతాల సూత్రాలపై ఆధారపడి, ఐక్యత పోరాటాంగా మార్చుకొని ఈ దేశంలో అశేష ప్రజానికం ఆర్థిక రాజకీయాల పరిస్థితుల మార్పు కోసం ఒక నిర్దిష్టమైన నియమాలకు లోబడి పైన పేర్కొన్న మూడు పార్టీల యూనిటీ మహాసభ జయప్రదానికై గోడ పత్రాలను దేవరకద్ర లో సిపిఐ ప్రజాపంతా పార్టీ కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రజాపంతా జిల్లా కార్యదర్శి రామచందర్, ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు కొండారెడ్డి, సిపిఐ ప్రజాపంతా మండల కార్యదర్శి సాంబశివుడు, శివారెడ్డి, రాజు, గణేష్ వెంకటయ్య బాలరాజ్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన పేట ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి



**నారాయణపేట మేజర్ న్యూస్ :** నారాయణపేట ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి గురువారం హైదరాబాదు జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నారాయణపేట నియోజకవర్గంలోని దామరగిద్ద మండలం,నారాయణపేట్ మండలాల్లోని అన్ని చెరువులు మరియు ధన్వాడ మండలంలోని కొన్ని గ్రామాల్లోని చెరువుల్లో నీళ్లు నింపేవిధంగా ప్రాజెక్టు డిజైన్ మార్చాలని ముఖ్యమంత్రిని కోరగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్టు ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి గారు తెలిపారు. అన్ని చెరువులకు నీళ్లు నింపి అన్ని గ్రామాల్లోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారని, త్వరలో పనులు ప్రారంభించి రెండేళ్లలో ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.

# 18 ఏళ్ల నిరీక్షణకు తెర..



- సంగంబండ వాసుల అకౌంట్లలో దాదాపు 12 కోట్లు జమ
- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని సత్కరించి, బాణాసంచా కాల్చి సంబురం
- బండరాయి తొలగించేందుకు మార్గం సుగమం



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని సంగంబండ గ్రామ వాసుల 18 ఏళ్ల నిరీక్షణకు తెర పడింది. ఏళ్ల తరబడి సంగంబండ రిజర్వాయర్ నిర్మాణ కూలీ డబ్బుల కోసం ఎదురుచూస్తున్న సంగంబండ గ్రామస్తుల ఎదురుచూపులు ఎట్టకేలకు ఫలించాయి. గత 18 ఏళ్లుగా మఖ్తల్ ప్రాంత శాసనసభ్యులు సంగంబండ పునరావాస నిధులు తీసుకురావడంలో విఫలం కాగా నూతనంగా ఎన్నికైన లోకల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి... కేవలం రెండు నెలల్లోనే 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించారు. ఎమ్మెల్యేగా గెలిచిన మరుసటి రోజు నుంచే సంగంబండ పునరావాస నిధుల కోసం మంత్రులు చుట్టూ తిరిగి...ఇక ఇప్పట్లో రావనుకున్న కూలీ డబ్బులను సంగంబండ వాసుల అకౌంట్లలో వేయించారు. బుధవారం సాయంత్రం నుంచి వరుసగా సంగంబండ గ్రామస్తుల సెల్ ఫోన్లలో నిధులు జమ అయినట్లు మెసేజ్ లు రావడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పునరావాస నిధుల కోసం కృషి చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ లకు దన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు. ఆ తర్వాత బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు.

***400 మీటర్ల బండరాయి తొలగించేందుకు మార్గం సుగమం..***

భీమా ఎత్తిపోతల పథకంలో భాగంగా సంగంబండ రిజర్వాయర్ 3.317 టీఎంసీల సామర్థ్యంతో 68వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు నిర్మించారు. అయితే రిజర్వాయర్ పూర్తయినా....ఎడమ లో లెవల్ కెనాల్ కింద దాదాపు 7వేల ఎకరాలకు సాగునీరు అందించే పనులు మాత్రం ఇంకా ప్రారంభించనేలేదు. ఎడమ లో లెవల్ కెనాల్ కింద మఖ్తల్ మండలంలోని గుర్లపల్లి, దాసర్ దొడ్డి, వనయకుంట, తిర్మలాపూర్, మాగనూరు మండలంలోని వడ్వాట్, అమ్మపల్లి, అడవిసత్యారం, మాగనూరు ప్రాంతాల్లో 7వేల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉంది. అయితే 400 మీటర్ల మేర బండరాయి ఉండటంతో...బండరాయిని తొలగిస్తేనే ఎడమలోలెవల్ కెనాల్ పనులు ప్రారంభమవుతాయి. అయితే సంగంబండ గ్రామస్తులకు రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా కూలీనిదులు దాదాపు 12కోట్ల మేర డబ్బులు రావాల్సి ఉండటంతో ప్రతిసారీ బండరాయి తొలగింపు పనులను అడ్డుకుంటూ వచ్చారు. తాజాగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చొరవతో సంగంబండ గ్రామస్తులకు 12కోట్ల వరకు నిధులు జమ కావడంతో బండరాయి తొలగింపునకు మార్గం సుగమమైంది. అతిత్వరలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని పిలిపించి, బండరాయి తొలగింపు పనులు ప్రారంబించి, త్వరలోనే ఎడమ లో లెవల్ కెటనాల్ కింద ఉన్న గ్రామాలకు సైతం సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చారు. దీంతో ఆయాగ్రామాల ప్రజలు ఎమ్మెల్యేతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతున్నారు. దశాబ్దాల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యకు వాకిటి శ్రీహరి కేవలం రెండు నెలల్లోనే పరిష్కారం చూయించారని, స్థానికుడైన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఎన్నిక కావడంతో ఇది సాధ్యమైందని హర్షం వ్యక్తం చేసారు. ఇటు సంగంబండకు చెందిన నేతలు బాలక్రిష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, స్తానిక నేతలు చెన్నారెడ్డి, నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ కేశవరెడ్డి, ఇతర నేతలు, యువకులు, గ్రామస్తులు సైతం నిధుల రాకతో సంతోషం వ్యక్తం చేశారు. 18ఏళ్ల నిరీక్షణకు తెరదించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## సైన్స్ దినోత్సవ వేడుకల్లో రాష్ట్రస్థాయిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థి ప్రతిభ



**మరికల్ మేజర్ న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని టీఎస్‌సిఓఎస్‌టి వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో నారాయణపేట జిల్లా విద్యార్థి సత్తా చాటారు. ఆన్లైన్ విధానంలో నిర్వహించిన పాటల పోటీలలో మరికల్ మండలం తీలేరు గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని బుజ్జమ్మ, రాష్ట్రస్థాయిలో పోటీలలో ప్రథమ బహుమతి నిలిచినది. 33 జిల్లాల నుండి 396 నామినేషన్లలో నారాయణపేట విద్యార్థి ప్రథమ స్థానము దక్కించుకొని జిల్లాకు పేరు తెచ్చినందుకు జిల్లా కలెక్టర్ కోయ హర్ష అభినందించారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల సానుకూల దృష్టిని పెంచాలని, పాఠశాల స్థాయిలోనే దానికి బీజాలు వేయాలని అన్నారు. ఈనెల 28 వరంగల్ ప్రాంతీయ వైజ్ఞానిక కేంద్రంనుంచి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సైన్స్ ఫోరమ్ చేస్తున్న కృషిని అభినందించి, మరిన్ని కార్యక్రమాలలో విద్యార్థులని భాగస్వామ్యులను చేస్తూ, ఉపాధ్యాయులను ప్రేరేపించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని, జిల్లాసైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి విద్యాసాగర్, జిల్లా సెక్టోరల్ అధికారి శ్రీనివాస్ మరియు సివి రామన్ సైన్స్ ఫోరం అధ్యక్షులు బీజీ కనకప్ప పాల్గొన్నారు.

## మార్చి 3న పల్స్ పోలియోను విజయవంతం చేద్దాం



**పానగల్, మేజర్ న్యూస్ :** మార్చి 3వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని కమ్యూనిటీ హెల్త్ అధికారి రామయ్య కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం పల్స్ పోలియో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు, సమావేశానికి హాజరైన ఏఎన్ఎం ఆశా, అంగన్వాడీ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు, అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని పల్స్ పోలియో కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు, పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు చేపట్టాల్సిన కార్యాచరణను ఆయన ఆశ అంగన్వాడీ కార్యకర్తలకు వివరించారు, మండలంలోని గ్రామాలలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రాల దగ్గర చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని, మరుసటి రోజు మిగిలిపోయిన చిన్నారులకు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయాలని అవగాహన కల్పించారు, మండలంలోని 4237 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సిన లక్ష్యం ఉందని అందుకోసం మండలంలో 28 కేంద్రాలు, అదనంగా మొబైల్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ నివసిస్తున్న వారికి మొబైల్ టీం నేరుగా వారి దగ్గరికి వెళ్లి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు, పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించాలని ఆయన కోరారు, కార్యక్రమంలో విస్తరణ అధికారి కొండా శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గామాత ఆలయ నిర్మాణానికి భూమిపూజ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని రాయిగడ్డ వీధిలో దుర్గామాత ఆలయ నిర్మాణానికి గురువారం భూమిపూజ చేసి, రాయిగడ్డ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు అశోక్ కుమార్ రాగి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమం ప్రారంభించారు. అర్చకులు సంకల్పం, పుణ్యాహవాచనం, గణపతి పూజ, విష్వక్సేన పూజలు, వేద మంత్రోచ్చారణల మధ్య దుర్గ అమ్మవారికి పూలమాలలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. అంతకుముందు యాదాద్రికి చెందిన స్థపతి ఆలయ నిర్మాణానికి అయూవు చూసి ముగ్గుపోశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి రంగం వెంకటస్వామి, మండ్ల దేవన్న నాయుడు, సింగనమోని ఆంజనేయులు, ఆర్ టీ కిరణ్, బోయిని తిరుమల్, డాన్ మన్యం, నందిమళ్ళ వెంకటస్వామి, చాపల రాములు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
1 మార్చి 2024

## 4 నుండి బిఆర్ వర్సిటీ 5వ సెమిస్టర్ ప్రయోగ తరగతులు

**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న సైన్స్,కంప్యూటర్ విద్యార్థులకు 5వ సెమిస్టర్ ప్రయోగ తరగతులు మార్చి 4 నుండి ఎంవీఎస్ కళాశాలలో ప్రారంభిస్తామని ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే పద్మావతి, రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి సత్యనారాయణ గౌడ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రయోగ తరగతులకు హాజరయ్యే విద్యార్థులు ఫీజు చెల్లించిన రసీదులు, ఐడెంటిటీ కార్డు తప్పక తీసుకురావాలని తెలిపారు. కాలనిర్ణయ పట్టికను విద్యార్థులు చదువుతున్న స్టడీమెటీరియల్ తీసుకురావాలని ప్రయోగ తరగతులకు 80% హాజరు లేని విద్యార్థులను ప్రయోగ పరీక్షలకు అనుమతి ఉండదని తెలిపారు. విద్యార్థులు ప్రయోగ తరగతులకు తప్పక హాజరుకావాలని ప్రయోగ దీపికలు ఎంవిఎస్ కళాశాలలో తీసుకోవాలని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు స్టడీ సెంటర్ ను సంప్రదించాలని లేదా 7382929609 నంబరుకు సంప్రదించాలని తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్ :** ఇటీవల మృతి చెందిన సయ్యద్ ఇమ్రాన్ అహ్మద్ కుటుంబాన్ని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గురువారం పరామర్శించారు. గత కొద్ది రోజుల క్రితం ఇంట్లో విద్యుత్ షాక్‌కు గురైమృతి చెందిన ఇమ్రాన్ కుటుంబాన్ని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పరామర్శించి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. దీంతోపాటుబాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం పలు శుభకార్యములలో పాల్గొన్నారు. సీనియర్ నాయకులు పాండు రంగారెడ్డి మోపతయ్య కొయ్యల శ్రీనివాసులు పాండు స్థానిక నాయకులు ఉన్నారు.

## శ్రీశైలంకు కాలినడకన వెళ్లే శివ స్వాములకు పండ్లు పంపిణీ



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో రాయచూరు రోడ్డులో మణికంఠ ట్రేడర్స్ ముకుందం రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని మరికల్ ఎస్సై మురళి ప్రారంభించడం జరిగింది. శివమాల ధరించి ఎంతో భక్తితో కాలినడకన శ్రీశైలంకి వెళ్లే భక్తులకు మార్గమధ్యంలో చలివేంద్రం ఏర్పాటుతో పాటు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మరికల్ ఎస్సై మురళి స్వచ్ఛందంగా ఇంకెవరైనా కాలినడకన వెళ్లే భక్తులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారికి ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమేష్. జింగిడి ఆంజనేయులు. రాజేష్ యాదవ్. రవికుమార్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రేరణ అభ్యాస కరదీపికలు స్టార్స్ అందజేత



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని మంథన్ గోడ్ జెడ్ పి హెచ్ యస్ పాఠశాలలో శిక్షణ ఫౌండేషన్, ఎఫ్‌యల్‌యన్ సంయుక్త కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆసంస్థ మెంటర్ ఆమని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం బాబు ఆరు నుండి ఎనిమిద వ తరగతి విద్యార్థులకు కరదీపికలను, ఉత్తమ ప్రతిభ కనబర్చిచే విద్యార్థులకు మూడు రకాల స్టార్స్ అందజేసి విద్యార్థులంతా ఈపుస్తకాలను వినియోగించుకుని చదవడం, రాయడం, గణిత సామర్థ్యాలు పెంపోందించుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు స్వామి, లక్ష్మీ నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పై బిజెపి జెండా ఎగరేస్తాం




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంటుపై బీజేపీ జెండా ఎగరేయడం ఖాయమని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం బిజెపి పట్టణ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాగర్ కర్నూల్ బిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు కల్వకుర్తి జెడ్పిటిసి భరత్ ప్రసాద్, జిల్లాకు చెందిన జక్కా రఘునందన్ రెడ్డి తదితర నాయకులు బిజెపిలో చేరడం శుభ పరిణామన్నారు, రాములు అనేక సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై దళిత వర్గాల హక్కులకై నిరంతరం కృషిచేసిన నేతగా ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవడం జరిగిందన్నారు, దేశంలో నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై చేరినందుకు వారికి హృదయపూర్వక కార్యకర్తల తరపున స్వాగతం పలకడం జరుగుతుందన్నారు, ఆయన చేరికకు మాజీ మంత్రి డికే అరుణ, మాజీ జాతీయ బిసి కమిషన్ లు తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో ఢిల్లీలోని బిజెపి కార్యాలయంలో కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చేరడం జరిగిందన్నారు, ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షులు నరసింహ, మోహన్ రెడ్డి, బృంగి వివేకానందు, జంగయ్య యాదవ్, రామస్వామి, చందు ముదిరాజ్, మట్టా పరమేష్ గౌడ్, శ్రీకాంత్ చారి, చింటూ తదితరులు ఉన్నారు.

## మహాసభల గోడ పత్రికలు ఆవిష్కరణ




**గద్వాల మేజర్ న్యూస్:** దేశంలో ఉన్న మూడు కమ్యూనిస్టు పార్టీలు విలీనం అవుతున్న సందర్భంగా మార్చి 3,4,5 న ఖమ్మంలో జరిగే మహాసభల గోడ పత్రికలు గద్వాల జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు చింతరేవుల కృష్ణ మాట్లాడుతూ ఈ సమాజ మార్పు కోసం ఎంతోమంది కమ్యూనిస్టులు అనేక త్యాగాలు చేశారన్నారు.ఈ దేశంలో కమ్యూనిష్టు పార్టీలు చీలికలతో వీడిపోతే, దాన్ని అలుసగా చేసుకొని ఈ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను పాల్పడుతూ,ఒక మతోన్మాద ఫాసిస్టు విధానాలను కొనసాగిస్తున్నారనీ అన్నారు.ప్రజల హక్కులను కాలరాస్తూ ప్రజలపై నియంత నియంతృత్వ పాలనను సాగిస్తూ, కార్పొరేట్ శక్తులకు ఈ దేశాన్ని అమ్మేస్తున్నారని అన్నారు. ఈ తరుణంలో ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం అందరూ ఒక్కటిగా పోరాడాలని మొట్టమొదటిసారిగా మూడు కమ్యూనిస్టు పార్టీలు సీపీఐ(ఎం.ఎల్)ప్రజాపంథా , పిసిసి(ఎం.ఎల్), సీపీఐ(ఎం.ఎల్) రెవల్యూషనరీ ఇనిషియేటివ్ పార్టీలు ఐక్యం అయ్యి సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీగా ఏర్పడుతుంది అని అన్నారు. ఈ విలీన మహాసభలు ఖమ్మం జిల్లా కేంద్రంలో మార్చి 3,4,5 తేదీలలో జరుగుతాన్నాయని తెలిపారు. మార్చి మూడవ తేదీన ఖమ్మంలో వేలాదిమంది ప్రజలతో ర్యాలీ,భారీ బహిరంగ సభ ఉంటుందని వారు తెలియజేసారు.ఈ సభలలో ప్రజలు,ప్రజాస్వామిక వాదులు, మేధావులు పాల్గొని ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని,వారి విధానాలను ప్రశ్నిస్తూ,ఎదిరించి పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలపై, పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మిచేడు కార్తీక్, ప్రేమ రాజు గంజిపేట కోళ్లఅంజి, చంద్రములు, జమ్మన్న, జయన్న, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

## గోడ మీద పిల్లి లాంటి వారు పార్టీలో చెరవద్దు

### : మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల కేంద్రంలో గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పర్వతాలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ పరిశీలకులు మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల్ల చిన్నరెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షునిగా నియమించడం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీసుకున్న గొప్ప నిర్ణయం. గురువారం రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షునిగా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశరు. గత 10 సం బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో 100 సంవత్సరాల విధ్వంస నష్టం గురించి మాట్లాడి గత పాలకుల తమ బండారం బట్టబయలు చేస్తే,వారు మా పైన చట్టపరమైన చర్యల కు ఆదేశిస్తే రాజకీయ మనుగడ ఇక భవిష్యత్తు ఉండదు అని, మాజీ మంత్రి వర్యులు వివిధ మండలాల పరిధిలోని చోట మోట నాయకులను అధికార కాంగ్రెస్ పార్టీ లో కి పంపే కార్యక్రమం లో మునిగి తేలి పోతున్నారు అని, అది కూడా రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షుని కి అభినందనలు చెప్పటానికి వచ్చాం అనే ఆలోచనతో సాకుతో పార్టీలో చేరటానికి నాన రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ వనపర్తి జిల్లా స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరికీ అయ్య మీ పదేళ్ల ప్రభుత్వ అయ్యంలో మా కాంగ్రెస్ పార్టీ గ్రామ మండల పరిధిలోని నాయకులపై మీ అరాచకాలను మర్చిపోయి పదవి పోయిన రెండు నెలలో నే మళ్ళీ ఏ ముఖాలు పెట్టుకొని మా పార్టీ లోకి వస్తున్నారు. మేము మా కాంగ్రెస్ పార్టీ విలువలతో కూడిన పార్టీ మరి మీరు చేసింది చాలక మా పార్టీ నాయకుల కు బురద దుదడం మొదలు పెట్టే ప్రయత్నం ను కరుడు గట్టిన కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేసి న నాయకులను తయారుచేసి 10 సం అధికారం లేకున్న కాంగ్రెస్ పార్టీ నే నమ్ముకొని పోరాటం చేస్తు అక్రమ కేసులు నమోదు కాగా వాటిని లెక్క చేయక, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కై అడుగులో అడుగు వేసుకుంటూ వనపర్తి త్రిమూర్తులు చిన్న రెడ్డి, మేఘ రెడ్డి, శివసేన రెడ్డి, అడుగులో అడుగు వేసుకుంటూ ముందుకు ప్రయాణం చేస్తున్న, మా పార్టీ లోకి గోడ మీద పిల్లి వంటి బీ ఆర్ ఎస్ పార్టీ చిడ పురుగులు,నిరంతరం మా నాయకుల చుట్టూ గోడ మీద పిల్లిలా తిరుగుతుంటే మిమ్ములను ఎలా అనాలి . మండలం లో కొందరు నాయకులు కర్చీఫ్ వేసి సీటు కోసం ఆర్టీసీ బస్ లో లాగా సీటు పెట్టి స్థానిక నాయకుల కు తెలియ కుండ హైద్రాబాద్ వెళ్లి అక్కడ పార్టీలో చేరడం పూర్తి గా కందిస్తున్నమని, అలాంటి ప్రయత్నం చేస్తున్న నాయకులు గతంలో మండలానికి ఏమైనా ఒక్క మంచి పని చేశారా, మీ రాకను మీ సన్మానాలను మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలియజేస్తున్నాం.అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు పత్రిక ముఖంగా తెలియజేశారు.అలాగే పార్టీ అభివృద్ధి కోసం అధికారం లేకున్న జెండా మోసిన సామాన్య కార్యకర్త ల మనోభావాలు దెబ్బతినేలా ఉండకుండా అబ్దిష్టనం చూసుకోవాలి అని కోరారు.

## మాజీ ఎంపీ డాక్టర్ మల్లు రవికి ఎంపీ టికెట్ ఇవ్వాలి

### - సర్పంచ్‌ల సంఘం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లెల రాములు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అనగారిన వర్గాల ఆశాజ్యోతి, పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడే టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ డాక్టర్ మల్లు రవికి నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ఇవ్వాలని సర్పంచ్ ల సంఘం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల రాములు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, మల్లురవి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అనునిత్యం తన వెంటే ఉంటూ పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేసిన నాయకుడు మల్లురవి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు, పార్టీ కోసం మల్లు రవి చేసిన సేవలను అధిష్టానం గుర్తించాలని రాములు కోరారు, ప్రజల కోసం, వాటికోసం అహర్నిశలు పాటుపడే మల్లు రవికి నాగర్ కర్నూల్ పార్లమెంటు టికెట్ కేటాయించాలని రాములు పేర్కొన్నారు, అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ కు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని రాములు కోరారు, తెలంగాణ మలిదశ ఉద్యమంలో నియోజవర్గం లో ఊరూరా తిరిగి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసి పడేలా చేసిన నాయకుడు బాలాజీ సింగ్ అని గుర్తు చేశారు, అధిష్టానం బాలాజీ సింగ్ ను గుర్తించి ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని పేర్కొన్నారు.

## జిల్లేల చిన్నా రెడ్డిని సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



**రేవల్లి మేజర్ న్యూస్ :** హైద్రాబాద్ లో ఉన్న ప్రజా భవన్ లో గురువారము నాడు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు గా నియమితులైన జిల్లేల చిన్నా రెడ్డి ని మరియు ఏ ఐ పి సి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్యా రెడ్డి ని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి శాతర్ల భాస్కర్ నాయుడు, రేవల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు %ూ%. రవీందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేసి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజావాణి ధరకాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని అదేవిధంగా పార్టీ నాయకులను కార్యకర్తలను సమన్వయం చెయ్యాలని కోరడం జరిగింది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలం మనిగిళ్ళ గ్రామానికి చెందిన హరిజన్ ముప్పూరి మన్నెం గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. గ్రామ నాయకుడు మేరెడ్డి తిరుపతిరెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారి కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.5వేలు గ్రామ నాయకులు ద్వారా అందజేశారు. ముప్పూరి మన్నెం కుటుంబానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో గ్రామ నాయకులు నరసింహారెడ్డి, సుంచర మోని వెంకటయ్య, రాములు, రాఘవేందర్, ఎం శేఖర్, బాలకృష్ణ, బాలకృష్ణ,బోడి కృష్ణయ్య, వెంకటసాయి, టీఎంఆర్ బృందం సభ్యులు ఉన్నారు.

## డిగ్రీ అధ్యాపక పోస్టులో టాష్టస్థాయి ర్యాంక్ పొందిన దేవిదాస్ : దేవిదాస్ కు 38 వ ర్యాంక్



**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ కేంద్రీయ విద్యాలయలో పి జి టి ( కంప్యూటర్ సైన్స్) గా విధులు నిర్వహిస్తున్న ఎస్ దేవిదాస్ తెలంగాణ ప్రభుత్వ గురుకుల విద్యాలయ సొసైటీ విడుదల చేసిన డిగ్రీ లెక్చరర్ పోస్ట్ కి ఎంపికయ్యారు. కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టు లో రాష్ట్ర స్థాయి 38 వ ర్యాంకు సాధించారు. కాగా దేవిదాస్ ఒకటి నుండి పదవ తరగతి వారికి ప్రభుత్వ పాఠశాలలో చదివరు. నెట్, సెట్, గేట్ అర్హతలు సాధించి, యూనివర్సిటీ అఫ్ హైదరాబాద్ (హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ) నుండి పి ఎచ్ డి పట్టా సాధించారు. దేవిదాస్ మాట్లాడుతూ, కంప్యూటర్ సైన్స్ లో విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చి దిద్ది వాళ్ళు మన రాష్ట్రానికి, దేశానికి ఉపయోగపడేలా చేస్తానని, వారు అంతర్జాతీయంగా ఉండే సాఫ్ట్వేర్ కంపెనీ లలో ఉద్యోగాలు పొందేలాగా తాయారు చేస్తానని అన్నారు. ఈ విజయం సాధించడానికి తోడ్పడ్డా తల్లి తండ్రులకి, ఉపాధ్యాయులందర్కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా మహా శివ పూజ



**మక్తల్, మేజర్న్యూస్:** మండలపరిధిలోని జక్లేర్ గ్రామంలో గురువారం రోజు ఆ గ్రామ శివ స్వాములు మహా పూజను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆ గ్రామ గురు స్వాములు వారిని పూలమాల శాలువతో సత్కరించారు అదేవిధంగా తీర్థ ప్రసాదలను అందజేశారు ఈ కార్యక్రమంలో శివ స్వాములు మక్తల్ బిఆర్ఎస్ నాయకులు వన్నెకారి రాజు బండారి ఆనంద్ ఎలిగేళ్ల బాలప్ప మహిమూద్ తదితరులు పాల్గొన్నారు.

## తిక్కవీరేశ్వరస్వామిని దర్శించుకున్న అయిజ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలో అట్టహాసంగా ప్రారంభమైన తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా పర్యవేక్షణలో ఉన్న ఐజ సబ్ ఇన్స్పెక్టర్ విజయభాస్కర్ శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సబ్ ఇన్స్పెక్టర్ ను ఆలయం ముందు శాలువాతో సత్కరించారు. ఎస్సై మాట్లాడుతూ స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులు జాతరకు వచ్చే ప్రజలు బ్రహ్మోత్సవాలను ఎలాంటి ఆటంకాలు కలుగకుండా జరుపుకోవాలని శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు ఉన్నారు.

## ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి సన్మానం



**వీపనగండ్ల,మేజర్న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా పదవి భాధ్యతలు చెప్పట్టిన మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డిని గురువారం ప్రజాభవన్లో వీపనగండ్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ గోదల బీరయ్య కలిశారు. ఈ సందర్భంగా జిల్లెల చిన్నారెడ్డిని శాలువా పూలబొకేతో అయన ఘనంగా సన్మానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేసి పార్టీ గీత దాటకుండా క్రమశిక్షణ గల నాయకునిగా పనిచేయడం వల్లే తగిన గుర్తింపు లభిస్తుంది అనడానికి చిన్నారెడ్డియే నిదర్శనం అని చెప్పవచ్చు. పార్టీ ఆదేశాల మేరకు పనిచేసే వారికీ తగిన ప్రతిఫలం దక్కుతుందని ప్రతి నాయకుడు. కార్యకర్త గ్రహించాలన్నారు.

## నవపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడుగా శ్రీకాంత్



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండలం కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ మండల అధ్యక్షుడుగా శ్రీకాంత్ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితెందర్ చేతులమీదుగా నియామక పత్రాలు అందజేశారు. శ్రీకాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండలఅధ్యక్షుడుగా ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షుడికి సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.పార్టి బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.

## రెండవ రోజు ప్రశాంతంగా కొనసాగిన ఇంటర్ పరీక్షలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలో రెండవ రోజు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష జరిగింది, ఏడు పరీక్ష కేంద్రాలలో 1259 మంది విద్యార్థులకు గాను 1226 మంది హాజరు కాగా 33 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎగ్జామ్ చీఫ్ సూపరిండెంట్ సురేందర్ రెడ్డి తెలిపారు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని తాహసిల్దార్ ఇబ్రహీం తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష లలో ఏలాంటి మాస్ కాపీయింగ్ తావు లేకుండా, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. తహసిల్దార్ వెంట ఇన్విజిలేటర్స్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సి.సి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**వెల్దండ :** మండల పరిధిలోని కొట్ర గ్రామంలో గురువారం సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ రావ్ , యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో గ్రామంలో సీసీ రోడ్డు పనుల నిర్మాణ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. విడతల వారీగా గ్రామం అభివృద్ధి పూర్తి చేస్తామని అన్నారు. వెంకటయ్య, మహేష్, రవి, కృష్ణ, మౌగులాల్, శేఖర్, దస్తగిరి, వెంకటయ్య, జంగయ్య, శ్రీను, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళా



**వీపనగండ్ల, మేజర్ న్యూస్:** ఎంఆర్ సి కార్యాలయ ఆవరణలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులే ఉపాధ్యాయులై స్వయంపాలన దినోత్సవన్ని ఘనంగా జరుపుకున్నారు. కలెక్టర్ గా అంకిత. డిఈఒ గా అభినయ్. ఎంఈఒ గా వెంకటేష్. హెచ్ఎం గా పవిత్ర అనే విద్యార్థిని విద్యార్థులు వ్యవహరించగ మరో 38మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహారించారు. తోటి విద్యార్థులకు విద్యార్ధి ఉపాధ్యాయులు పాఠ్యంశాలను చక్కగా బోధించి బహుమతులు పొందారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగేశ్వరమ్మ. ఉపాధ్యాయులు దాసరి కృష్ణ. రాధస్వప్న. శేఖర్. రాధ. స్వామి. సిఆర్పి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక లక్ష్యం ఎంచుకొని విద్యార్థులు సాధన చేయలి : సీఐ నాగార్జున



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఒక లక్ష్యం ఎంచుకొని సాధన చేయాలని అప్పుడే అనుకున్నది సాధిస్తామని కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున విద్యార్థులకు సూచించారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను ముఖ్య అతిథి సీఐ నాగార్జున పాల్గొని అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ విద్య కష్టపడి కాకుండా ఇష్ట పడి చదవాలని అన్నారు, అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల,కళాశాలల విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ అవ్వాలనేదే లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రసూన, ఉపాధ్యాయులు జైపాల్ రెడ్డి,శివ ప్రసాద్,సాయిబాబా,సభ్యులు రవి, నరేష్, సాయి, శివ తదితరులు ఉన్నారు.

## చిన్నారెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసిన జిఎంఆర్



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** ప్రజాభవన్లో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మాజీ మంత్రివర్యులు ఏఐసీసీ కార్యదర్శి జి చిన్నారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ నిర్మించి మురికి నీటి సమస్యను పరిష్కరిస్తాం- మునిసిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్ :** మహబూబ్ నగర్ పట్టణంలోని 35వ వార్డు న్యూమోతినగర్‌లోని కల్వరికొండ, ఆంజనేయ స్వామి దేవాలయ పరిసర ప్రాంతం మరియు రైల్వే బ్రిడ్జ్ క్రింద మురుగునీటి సమస్యపై గురువారం మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ పర్యటించారు. స్థానిక కౌన్సిలర్ జాజిమొగ్గ నర్సింహులు తిరుమల వెంకటేష్, నవీన్, సునీల్, సుధాకర్, బండ సతీష్ కాలనీ వాసులతో వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

## నేడే ఉచిత కంటి వైద్య శిబిరం

**మక్తల్, మేజర్ న్యూస్:** మార్చి ఒకటి న లైన్స్ క్లబ్ ఆప్ మఖ్తల్ భీమా ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు అంబదాస్ తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు లైన్ సేవ భవనం నందు డిస్టిక్ విజన్ చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది అని ఈ శిబిరంలో అర్హులైన వారికి రామ్ రెడ్డి లైన్స్ కంటి దవాఖాన ఏనుగొండ మహబూబ్ నగర్ కు తీసుకెళ్లి ఉచిత ఆపరేషన్ చేయించడం జరుగుతుందని తెలిపారు. ఉచిత కంటి పరీక్షకు వచ్చే వారి వయసు 50 సంవత్సరాలు పైబడి ఉండాలని వచ్చేముందు రేషన్ కార్డ్, ఓటర్ ఐడి కార్డ్, ఆధార్ కార్డు ఈ మూడింటి జిరాక్స్ ప్రతి ఒక్కరు తమ వెంబడి తీసుకురావాలని అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో విరివిగా కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు. ఒకటవ తేదీన జరగనున్న కంటి వైద్య శిబిరాన్ని మక్తల్ పరిసర ప్రాంత ప్రజల సద్వినియోగం చేసుకోవాలని అంబదాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

## 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి
### - రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్




**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, పలుసమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ డిమాండ్ చేశారు. గురువారం దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ఏఐటీయూసీ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 29 చట్టాల స్థానంలో తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 26వేలకు పెంచాలని కోరారు. 73 షెడ్యూల్ జీవోలను సవరించి జీవన ప్రమాణాలకు అనుగుణంగా కొత్త జీవోలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. హమాలి, ఆటో, రిక్షా తదితర అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, సొంత ఇల్లు లేని కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించాలని కోరారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలన్నారు. అర్హత ఉన్న కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీవో నెంబర్ 60 ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, వారి జీతాల్లో కోతలు పెట్టడం ఆపాలన్నారు. అటువంటి ఏజెన్సీలను జిల్లా కలెక్టర్ రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయరాములు, ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నరసింహ ,మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి సురేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, సహాయ కార్యదర్శి భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు శ్రీహరి, గోపాలకృష్ణ,పి. భరత్, బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, రాబర్ట్, రమేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాగుణంతో ప్రజల మన్ననలు పొందుతున్న చించోడు అభిమన్యురెడ్డి

### - అభినందించిన ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి





**రాజాపూర్ మేజర్‌న్యూస్ :** పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు చూరగొంటున్న చించోడు అభిమన్యురెడ్డి మరో అడుగు ముందుకు వేసి ఆలయాలు, కళ్యాణ మండపాన్ని ఏర్పాటు చేసి తన సేవా గుణాన్ని చాటుకుంటున్నాడని మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంటు సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల మాజీ శాసనసభ్యులు డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి, దేవరకద్ర మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాజాపూర్ మండలం చొక్కంపేట గ్రామంలో అభిమన్యురెడ్డి సొంత నిధులతో నూతనంగా నిర్మించిన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని, తన నాయనమ్మ రేణుకా దేవి జ్ఞాపకార్థంతో నిర్మించిన కళ్యాణ మండపాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా ఉన్నవారు చాలామంది ఉంటారు కానీ ఇలా సేవా కార్యక్రమాలు చేస్తూ నిరుపేదలకు అండగా నిలిచేవారు కొందరే ఉంటారన్నారు. సేవా కార్యక్రమాలతో రాణిస్తున్న అభిమన్యురెడ్డిని ఈ సందర్భంగా వారు అభినందించారు. అంతకుముందు ఆలయంలో ప్రతిష్ఠించిన శివయ్యను వారు దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన వారి ఇరువురికి చించోడు అభిమన్యు రెడ్డితో పాటు చించోడు గిరిధర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్, బాలానగర్ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, పలువురు ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు చొక్కంపేట గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆడపిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### - జిల్లా సంక్షేమ అధికారిణి లక్ష్మి బాయి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఆడపిల్లలు శ్రద్ధతో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా సంక్షేమ అధికారిణి లక్ష్మి బాయి పేర్కొన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రుల యొక్క శ్రమతో విద్యార్థులుగా చదువుకోగలుగుతున్నామని, వారు అనేక రకాల ఆర్థిక ఆరోగ్య విషయాల ద్వారా, వివిధ వృత్తులలో నిరంతరం పనిచేస్తూ పిల్లల ఎదుగుదలనే, తమ ఎదుగుదలని భావించి ఎలాంటి సమస్యలు లేకుండా చక్కగా మనల్ని పెంచడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సహకారంతో కస్తూర్బా గాంధీ ప్రభుత్వ పాఠశాలలో చక్కటి వాతావరణం లో చదువుకోగలుగుతున్నాం కాబట్టి చదువుతోపాటు ఎదుగుతున్న వయసు కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. ఆడపిల్లలుగా సమాజంలో ఎదురయ్యే సమస్యలను ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవాలని, ఆడపిల్లల పట్ల ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన వారిని కట్టడి చేయడానికి ప్రత్యేకమైనటువంటి చట్టాలు మనకు అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి సమస్యలు వచ్చినా చిన్న వయసులో పెళ్లిళ్లు చేస్తున్న, అక్రమ రవాణ జరుగుతున్న ఎవరైనా ఆకతాయిలు వెంబడించిన చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబరు 1098 కు సమాచారం ఇచ్చి సహాయం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కృష్ణ చైతన్య , పిఓఎన్ఐసి సురేందర్ , చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రాజేష్ కుమార్ ,చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్లు రాజు, బాలరాజు ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత రాణి , కస్తూర్బా గాంధీ ఎస్ఓ దీప్తి , విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రైతు బీమా చెక్ అందజేసిన ఎమ్మెల్యే విజయుడు



**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని రాజశ్రీ గార్లపాడు గ్రామంలో గురువారం సుజాతమ్మ భర్త చాంద్ గత కొన్ని రోజుల క్రితం మరణించడంతో అల్లంపూర్ ఎమ్మెల్యేవిజయుడు వారి కుటుంబానికి వెళ్లి వారికి ధైర్యం చెప్పి వారిని పరామ ర్శించి రైతు బీమా ఐదు లక్షల చెక్కు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ జిసుదర్శన రెడ్డి శేకుపల్లి భాస్కర్ మరియు గ్రామా పెద్దలుకార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట, టౌన్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456